WWW.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
31-12-2024



## పటిష్టమైన భద్రత నడుమ నూతన సంవత్సర వేడుకలు

- రాష్ డ్రైవింగ్ బాణాసంచా పేల్చూడు నిషేధం
- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు ప్రత్యేక బృందాలు
- ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

02 ఖమ్మం, మహా





# ఖమ్మం @ 80శాతం

## వేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే ..

- ఖమ్మం జిల్లాలో 2.93 లక్షలు ఇండ్ల డేటా ఎంట్రీ పూర్తి..
- ఇప్పటివరకు 80.04% ఇంటింటా సర్వే పూర్తి చేసిన అధికారులు
- రేపు 20శాతం పూర్తి చేసేందుకు అధికారుల ప్రయత్నాలు
- సర్వేను పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు..

02 పాలేరు..మహా



## ధ్యానంతో జ్ఞానము లభిస్తుంది

- ధ్యానంతో ఒత్తిడి నుంచి విముక్తి
- విశ్వశాంతి లో ధ్యాన అవగాహన

03



# ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు

## 500 ఎకరాల్లో వెలుగుమట్ల ఎకో పార్క్

- మున్నేరు వరద నియంత్రణకురూ 700 కోట్లు కాంక్రీట్ వాల్స్
- ఖమ్మా ఖిల్లా పై రోప్‌వే
- రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం
- మీడియా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

03

ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులకు అనుసంధానం కలిగేలా రింగ్ రోడ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మం కు ఈ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రకటించారు. దీనివలన ఖమ్మంలో ట్రాఫిక్ అంతరాయానికి చెక్ పెట్టినట్లు అవుతుందని వారు స్పష్టం చేశారు. సోమవారం నాడు ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి గురించి ప్రస్తావించారు.

ఖమ్మం, మహా



# ఖమ్మం @ 80శాతం

**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. అందుకోసం చేపట్టిన ఇంటింటా సర్వే కార్యక్రమం గ్రామాల్లో వేగవంతంగా సాగుతోంది. ఇప్పటి వరకు ఖమ్మం జిల్లాలో 80శాతం సర్వే చేసిన అధికారులు, నేడు ఒక్క రోజే 20శాతం పూర్తి చేయాలని సంకల్పించింది. అందుకోసం అన్ని మండలాల అధికారులకు, పర్యవేక్షణ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం. దీంతో డిసెంబర్ నెలలోనే 100శాతం సర్వే పూర్తి చేసి, జనవరి మొదటి వారంలోనే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని నూరు శాతం అమలు చేసేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు..అందుకు గాను డిసెంబర్ 31న కచ్చితంగా 20శాతం సర్వేను పూర్తి చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పై ఇంటింటా సర్వే కార్యక్రమం కొనసాగుతుండగా, సర్వే ప్రక్రియ పై "మహా" దినపత్రిక అందించే ప్రత్యేక కథనం..**

**పాలేరు,డిసెంబర్ 10,మహా:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలకు రంగం సిద్ధమైంది.. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. ఐదు రోజుల్లో లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి సంక్రాంతికి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించాలనే ఆలోచనతో ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందుకు గాను తెలంగాణ ప్రభుత్వం అధికారులను సమాయత్తం చేస్తోంది.. ఇప్పటికే ప్రత్యేక యాప్ ను తయారు చేసిన ప్రభుత్వం.. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి యాప్ ద్వారా వివరాలను సేకరించేందుకు ఇంటింటా ఇందిరమ్మ సర్వే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టింది.. ఇందిరమ్మ ఇండ్ల పథకానికిలబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్ర స్థాయిలో డేటా సేకరణ ప్రక్రియ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేగవంతంగా సాగుతోంది . ఆయా గ్రామాలు, పట్టణాల వారీగా సిబ్బంది ఈ పనిలో నిమగ్నమయ్యారు. అందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతంగా జరుగుతోంది. డిసెంబర్ నెలలో సర్వే చేయాలనే లక్ష్యంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వారు అందుబాటులో లేని చోట ఐకేపీ సీసీలు, పని చేస్తున్న సిబ్బంది డేటా ఎంట్రిని వేగవంతం చేశారు. త్వరగా సర్వే పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలఖాన్, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నారు. నియోజకవర్గానికి ఒక జిల్లా స్థాయి అధికారులను, మండలానికి జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించగా, ప్రతి మండలంలో ప్రతి గ్రామపంచాయతీకి మండలస్థాయి అధికారులను ఇంచార్జులుగా నియమించింది. వీరందరు సర్వే కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి సారించారు.

## మున్సిపాలటీలలో ముమ్మరంగా ఇంటింటా సర్వే

**ఖమ్మం జిల్లాలో ఒక కార్పోరేషన్ , మూడు మున్సిపాలిటీలు ఉండగా అందులో కూడా ఇందిరమ్మ ఇండ్లకు భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఖమ్మం కార్పోరేషన్ లో 53,990 కుటుంబాలు దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 38,627 దరఖాస్తులకు(68.73శాతం) ఇంటింటా సర్వే పూర్తి చేశారు. మధిర మున్సిపాలిటీలో మొత్తం 6450 కుటుంబాలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోగా, 5479దరఖాస్తులకు (83.75శాతం) ఇంటింటా సర్వే పూర్తి చేశారు. అలాగే వైరా మున్సిపాలిటీలో 6902కుటుంబాల ప్రజలు దరఖాస్తు చేయగా 6345 కుటుంబాల్లో(91.29శాతం), సత్తుపల్లి మున్సిపాలిటీలో 6322 కుటుంబాల ప్రజలు దరఖాస్తు చేయగా 5915 కుటుంబాల్లో(92.99శాతం) సర్వే పూర్తి అయ్యినట్లు అధికారులు తెలిపారు.**

## నియోజకవర్గాల వారిగా సర్వే వివరాలు..

| నియోజకవర్గం | దరఖాస్తులు | సర్వే పూర్తి | శాతం |
|---|---|---|---|
| ఖమ్మం | 70,320 | 52,497 | 72.05 |
| పాలేరు | 70,918 | 60,682 | 83.68 |
| మధిర | 69,917 | 59,424 | 83.82 |
| వైరా | 28,582 | 57,163 | 81.49 |
| సత్తుపలి | 78,132 | 63,400 | 79.74 |

## కార్పోరేషన్, మున్సిపాలిటీలో సర్వే వివరాలు..

| మున్సిపాలిటీ | దరఖాస్తులు | సర్వే పూర్తి | శాతం |
|---|---|---|---|
| ఖమ్మం | 53,990 | 38,627 | 68.73 |
| మధిం | 6450 | 5479 | 83.75 |
| వైరా | 6902 | 6345 | 91.29 |
| సత్తుపల్లి | 6322 | 5915 | 92.99 |

## మండలాల వారిగా సర్వే వివరాలు..

| మండలం | దరఖాస్తులు | సర్వే పూర్తి | శాతం |
|---|---|---|---|
| రఘునాథపాలెం | 1630 | 13,870 | 83.00 |
| ఖమ్మం రూరల | 22,469 | 1939 | 84.16 |
| కూసుమంచి | 16,325 | 1499 | 86.48 |
| నేలకొండపల్లి | 15,173 | 12,313 | 79.09 |
| తిరుమలాయపాలెం | 16,951 | 14,521 | 84.46 |
| బోనకల్ | 11,776 | 10,395 | 86.98 |
| చింతకాని | 14,204. | 11,738 | 80.36 |
| మధిర | 10,430 | 8635 | 21.48 |
| ముదిగొండ | 15,079 | 12,184 | 79.36 |
| వెర్రుపాలెం | 11,978 | 10,993 | 89.56 |
| ఏన్కూరు | 94,504 | 7668 | 78.50 |
| కామేపల్లి | 12,146 | 10,507 | 85.80 |
| కంచర్ల | 15,298 | 12,398 | 78.90 |
| సింగరేణి | 15,945 | 12,961 | 79.44 |
| వైరా | 8837 | 7284 | 79.31 |
| కల్లూరు | 18,550 | 14,796 | 78.52 |
| పెనుబల్లి | 15,765 | 12,439 | 76.78 |
| సత్తుపల్లి | 11824 | 9503 | 79.19 |
| తల్లాడ | 13,292 | 10,768 | 80.15 |
| వేంసూరు | 12,371 | 9979 | 78.64 |

## ఖమ్మం జిల్లాలో 80.04శాతం సర్వే పూర్తి..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తీసుకున్న ఈ దరఖాస్తుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 6.36 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 3,57,869, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2,76,638 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీటన్నింటినీ అప్పట్లోనే ఆన్? లైన్? చేశారు. ఖమ్మం జిల్లాలో సర్వే ముమ్మరంగా జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు 80.04శాతం సర్వే పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం 3,57,869 కుటుంబాలు ప్రజాపాలన లో దరఖాస్తు చేయగా ఇప్పటి వరకు 2,93,166 కుటుంబాలకు దరఖాస్తులకు ఇంటింటా సర్వే పూర్తి చేశారు. అందులో ఖమ్మం నియోజకవర్గంలో 70,320 కుటుంబాలు దరఖాస్తు ఇప్పటి వరకు 52,497 దరఖాస్తులకు ఇంటింటా సర్వే పూర్తి అయింది.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు



**ఖమ్మం, డిసెంబరు 30, మహా:** ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులకు అనుసంధానం కలిగేలా రింగ్ రోడ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఓ.అర్.ఆర్ మాదిరిగా ఖమ్మం కు ఈ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రకటించారు. దీనివలన ఖమ్మంలో ట్రాఫిక్ అంతరాయానికి చెక్ పెట్టినట్లు అవుతుందని వారు స్పష్టం చేశారు. సోమవారం నాడు ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి గురించి ప్రస్తావించారు.ఖమ్మాలో అభివృద్ధి పథంలో కీలక మార్పులు రాబోతున్నాయని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఖమ్మం నగరం, దక్షిణ తెలంగాణలో ఒక ప్రధాన అభివృద్ధి కేంద్రంగా మారేందుకు అనేక కొత్త ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయన్నారు మంత్రి తుమ్మల. ఖమ్మాలో చేపట్టబోయే ప్రాజెక్టులలో, 500 ఎకరాల్లో వెలుగుమట్ల ఎకో పార్క్ అభివృద్ధి, ఖమ్మా నగరంలో రింగ్ రోడ్ నిర్మాణం, మున్నేరు వరద నియంత్రణకు కాంక్రీట్ వాల్‌ల నిర్మాణం, ఖమ్మా ఖిల్లాపై రోపు వే ఏర్పాటు, మెడికల్ కాలేజీ నిర్మాణం, తదితర ప్రజావోచితమైన , నిర్మాణాత్మక కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా, ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులతో రింగ్ రోడ్ నిర్మాణం, సీతమ్మ సాగర్ ప్రాజెక్టు, గోదావరి నీళ్ల సరఫరా వంటి పథకాలు ఖమ్మా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు, ఖమ్మం జిల్లా ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడం, పర్యాటక, విద్యా, వైద్య రంగాల్లో పురోగతి సాధించడం కోసం రూపకల్పన చేశామన్నారు. ఖమ్మం జిల్లా యొక్క చారిత్రక, భౌతిక, ఆర్థిక దృక్పథాలను మరింత పటిష్టం చేస్తాయని చెప్పారు. "రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వామిగా నిలుస్తున్న ఖమ్మం ఈ ప్రాజెక్టుల ద్వారా దక్షిణ తెలంగాణలో ఒక మోడల్‌గా మారుతుంది," అని ఆయన పేర్కొన్నారు.

## 500 ఎకరాల
### వెలుగుమట్ల ఎకో పార్క్

**ఖమ్మం నగరానికి చారిత్రాత్మక మహత్తరాన్ని తీసుకొచ్చే ప్రాజెక్టులలో ఒకటి, 500 ఎకరాల్లో నిర్మించనున్న వెలుగుమట్ల ఎకో పార్క్. ఈ పార్క్, పర్యాటకులను ఆకర్షించడానికి ఒక అద్భుతమైన ప్రదేశంగా మారుతుంది. జూ పార్క్‌ను కూడా ఇందులో భాగంగా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటిం చారు.**

## మున్నేరు వరద నియంత్రణకు
### రూ.700 కోట్లుతో కాంక్రీట్ వాల్స్

**మున్నేరు పూర్వాపరాలను శాశ్వతంగా నియంత్రించేందుకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టి ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మించనున్నామని తుమ్మల వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వరద ప్రమాదాలను పూర్తిగా తొలగించి, ప్రజలకు నేరుగా లాభం చేకూర్చుతుంది.220 కోట్ల తో చెరువుల నుంచి ఖమ్మంలోకి వరద రాకుండా చేయనున్నామన్నారు. ఖమ్మం నగరం లో 220 కోట్లతో మంచినీటి సమస్య లేకుండా పథకం తీసుకువస్తున్నమని చెప్పారు.**



## ఖమ్మం ఖిల్లాపై
### రోప్‌వే

ఖమ్మా ఖిల్లా మీద రోప్‌వే ఏర్పాటు చేయడం, ఆ ప్రాంతాన్ని చారిత్రిక పర్యాటక కేంద్రంగా మార్చే దిశగా కట్టుబడిన ప్రాజెక్టు. శిల్పారామం , ఖిల్లాపై ప్రత్యేకమైన పర్యాటక ప్రదేశాలుగా ఖమ్మం మరొక హాట్‌స్పాట్‌గా మారుతుందన్నారు.

## మెడికల్ కాలేజ్
### ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో ముఖ్యమైన ప్రాజెక్టులు ఖమ్మం మెడికల్ కాలేజ్ , ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం. ఈ ప్రాజెక్టులు ఖమ్మం ను మోడల్ విద్యా , వైద్య కేంద్రంగా మార్చడం కోసం పనులు ప్రారంభించామన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులు
### రైతులకు ఆదాయం

తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళు వస్తాయని తెలిపారు. సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు. దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. సాగర్ కెనాల్, యాతాలకుంట టన్నెల్, మంచుకొండ లిఫ్ట్ స్కీమ్ వంటి ప్రాజెక్టులతో రైతులకు సాగునీటి భద్రతను కల్పిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టులు రైతులను సమృద్ధిగా మార్చడానికి పెద్ద అడుగు అవుతాయి.ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

## రైల్వే లైన్, ఎయిర్‌పోర్ట్‌తో
### కనెక్టివిటీ పెరుగుతుంది

భద్రాచలంలో రైల్వే లైన్, కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులు ఖమ్మం కు అభివృద్ధి దిశగా ఒక కొత్త దారి తెస్తాయి. ఈ కనెక్టివిటీ ప్రాజెక్టులు ఖమ్మం జిల్లాను వ్యూహాత్మకంగా మార్చే విధంగా కొనసాగుతాయన్నారు.

## ఖమ్మం నగర
### అభివృద్ధికి సంకల్పం

ఖమ్మం నగర అభివృద్ధికి రింగ్ రోడ్, విద్య, వైద్య రంగాలలో మార్పులు, సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్లు, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ వంటి అనేక ప్రాజెక్టులు దోహదపడతాయి. ఖమ్మా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే ముఖ్య లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను కొనసాగిస్తమని తుమ్మల నాగేశ్వ రావు వెల్లడించారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# పటిష్టమైన భద్రత నడుమ నూతన సంవత్సర వేడుకలు

## రాష్ డ్రైవింగ్ బాణాసంచా పేల్చుడు నిషేధం

### డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు ప్రత్యేక బృందాలు

### ఈవ్ టీజింగ్ పాల్పడితే కఠిన చర్యలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం, డిసెంబర్ 30 , మహా:** నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ..ఖమ్మం కమిషనరేట్ లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సున్నితమైన ప్రాంతాలలో పోలీసు పికెట్‌లతో పాటు మతపరమైన ప్రార్థనా స్థలాలు, ప్రధాన రహదారులు, సినిమా థియేటర్లు, లకారం ట్యాంక్‌బండ్, వెలుగుమట్ల అర్బన్ పార్కు తదితర పబ్లిక్ పార్కుల్లో పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్. తగ్గించేందుకు ప్రధాన రహదారులపై వెహికల్ చెకింగ్ నిర్వహించాలని, బాణసంచా పేల్చుడాన్ని నిషేధించాలి..పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సర మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైక్స్ , కార్లను ఇస్తే అయా వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయంలో తల్లితండ్రులు



అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు తో పాటు ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కాబట్టి 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ధ్యానంతో జ్ఞానము లభిస్తుంది

**సత్తుపల్లి, డిసెంబర్ 30: మహా:** ధ్యానముతో జ్ఞానము, క్రమశిక్షణతో కూడిన జీవన విధానము లభిస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదియోగి పరమేశ్వర యోగా అకాడమీ అధ్యక్షులు, యోగా తెరపిస్ట్ చింతకింద రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విశ్వశాంతి విద్యాలయంలో ధ్యానము, యోగ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. యోగ సాధన వలన శారీరక ,మానసిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థులచే ధ్యానము, యోగ ముద్రలు చేయించడం ద్వారా అవగాహన కల్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ... ధ్యానముతో ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞానము , ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి: సీ.ఐ కిరణ్

**సత్తుపల్లి, డిసెంబర్30బీ మహా:** మండల పరిధిలోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా ఆనందంగా జరుపుకోవాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ ఆకాంక్షించారు. వేడుకల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు నియమ నిబంధనలు పాటించాల్సిందిగా కోరారు. ప్రజల భద్రత,శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకొని నూతన సంవత్సర వేడుకలు రాత్రి 1:00 గంటలోపు ముగించాలని, వేడుకలు నిర్వహించే ప్రదేశాలకు ముందస్తుగా అనుమతి



తీసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహించబడతాయి కిరణ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కిరణ్ హెచ్చరించారు.బహిరంగ ప్రదేశాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించడం,అధిక శబ్దంతో పాటలు, మందుగుండు సామాను పేల్చడం లాంటి చర్యలకు పాల్పడకూడదని సి.ఐ సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రత పాటించాలని ప్రైవేట్ వేడుకల నిర్వహణలో చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలని, ప్రజలు ఇబ్బందులకు గురైనప్పుడు100 నంబర్‌కు డయల్ చేసి పోలీసుల సహాయాన్ని కోరాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి...



**తల్లాడ డిసెంబర్ 30, (మహా న్యూస్) :** తల్లాడ మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతం వాతా వరణంలో జరుపుకోవాలని యస్ఐ బి.కొండలరావు సూచించారు ప్రశాంత వాతావరణంలో ఇతరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వహించుకోవాలని ఎస్.ఐ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ర్యాష్ బైక్ డ్రైవింగ్,త్రిబుల్ రైడింగ్ చేయడం,ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తించడం,రాకపోకలకు అంతరాయం కలిగించడం,డీజే స్పీకర్లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం,రోడ్లపై మద్యం సేవిస్తూ తిరగడం,మాదక ద్రవ్యాలు (డ్రగ్స్),గంజాయి తదితర మత్తు పదార్థాలు సేవించడం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## బోనకల్ లయన్స్ క్లబ్ నూతన చైర్మన్,సెక్రెటరీ,ట్రెజర్ ఏకగ్రీవ ఎన్నిక

**బోనకల్ డిసెంబర్ 30, మహా:** మండల కేంద్రంలో నూతనంగా లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భావం గల వ్యక్తులు క్లబ్బులో మెంబర్స్ కావటం శుభ పరిణామం ఇది ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో ఏర్పడి 50వేల క్లబ్బులు ఉన్నాయనీ, భారతదేశపరంగా ఐదువేల క్లబ్లు ఉన్నట్లు లయన్స్ క్లబ్ ద్వారా కంటి ఆపరేషన్లు, కుట్టు మిషన్ల పంపిణీ, పెద్ద పెద్ద ప్రాజెక్టులు చేయనున్నట్లు అనేక సేవా కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు.చైర్మన్ గా బీపీ నాయక్, సెక్రెటరీగా భాగం రాకేష్, ట్రెజరర్ గా మరసకట్ల సంజీవరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరు చార్టెడ్ మెంబర్స్ గా ఉంటారు. డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ వైరా, బాలయ్య పాల్వంచ, చింతల వెంకట శివప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం గవర్నర్ పాల్వంచ పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు లక్ష డప్పులు సభను విజయవంతం చేయండి

**తల్లాడ డిసెంబర్ 30 మహా న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మూడో తారీఖున జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు సభను విజయవంతం చేయుటకై ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో తల్లాడ మండలంలో అంబేద్కర్ అంబేద్కర్ కమిటీ హాల్ నందు నేడు సమావేశం నిర్వహించబడుతుంది అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎక్కిరాల నాగేశ్వరావు తెలిపారు ఈ యొక్క సమావేశానికి రాష్ట్ర జిల్లా నాయకులు హాజరవుతున్నారని కావున ప్రతి



ఒక్కరూ కూడా ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆయన తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలి

**ముదిగొండ డిసెంబర్ 30(మహా న్యూస్ ):** గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్ ఆశాలత అన్నారు. మండలపరిధిలో బాణాపురం, వల్లభి గ్రామాలలో సోమవారం ఆమె పర్యటించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆమె నిశితంగా పరిశీలించి,అంగన్వాడి టీచర్లతో మా ట్లాడి ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో సాంకేతిక లోపాలు ఏమైనా వస్తున్నాయని,వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పు లు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను 100% పూర్తి చేయా లన్నారు.





## మండల టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు

**పాలేరు, డిసెంబర్ 30,మహా:** తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరం ఆధర్వంలో నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ లో కూసుమంచి మండలానికి గాను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కూసుమంచి నందు జరిగిన పరీక్షలో తెలుగు మీడియం లో జిల్లా పరిషత్ హైస్కూల్ చేగొమ్మ కు చెందిన పదోతరగతి విద్యార్థులు ఎన్.సురేష్ బాబు ప్రథమ స్థానంలో, ఎన్. పవన్ తేజ ద్వితీయ స్థానంలో, ఎన్. త్రివిక తృతీయ స్థానంలో గెలుపొందడం జరిగినది. ముగ్గురు చేగొమ్మ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు కావటం విశేషం.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

ఖమ్మం, డిసెంబర్ 30:మహా: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల



గ్రామానికి చెందిన డి. మల్లికార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## అల్లరి ఆకతాయిలకు హెచ్చరిక



ఎర్రుపాలెం, డిసెంబర్ 30, మహా : పోలీసు శాఖ తరుపున ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు.నూతన సంవత్సర వేడుకల పేరుతో ప్రజలకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎర్రుపాలెం సబ్ ఇన్స్పెక్టర్ పి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా ఏ విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే వారు ఆ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. కావున ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలి. న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అన్ని కూడళ్లలో బారికేడ్లు ఏర్పాటు న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోబడును.

## అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తి చేయాలి



నేలకొండపల్లి, డిసెంబర్ 30 మహా: అభివృద్ధి పనులను ప్రతీ గ్రామంలో శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. గత నెలలో జరిగిన సమావేశంలో వచ్చిన అంశాల పై వాటి పరిష్కారాల ను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని శాఖల పనులను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న స్త్రీ క్యాంటీన్ పై విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులలో వేగం పెంచాలని సూచించారు. పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని -హెచ్చరించారు. వసతి గృహాలలో విద్యార్థులకు అందించే మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం ను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు కె. రామారావు, లక్ష్మీకుమారి, ఆశోఘ్రాణి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ స్థాయిలో ఫలితాలు సాధించాలి

నేలకొండపల్లి, డిసెంబర్ 30 మహా: ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు కార్పోరేట్ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు పేర్కోన్నారు. మండలం లోని నాచేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, పరీక్ష సామాగ్రిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....విద్య ద్వారానే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చున్నారు. విద్య ను ప్రోత్సాహిస్తున్న చేతన ఫౌండేషన్ సేవలను ప్రశంసించారు. అవకాశాలను అందిపుచ్చుకుని దూసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాతలు దొండపాటి సాత్విక్, శ్రీహాస్, ఫౌండేషన్ సభ్యులు సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని, నవీన్, షేక్ రశీద్, వెంకటేశ్వరరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు -కోటేశ్వరరావు, సురేష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నేలకొండపల్లి, డిసెంబర్ 30 మహా: దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వ్యాపార నైపుణ్య శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ టీ.వీ.చలమయ్య సూచించారు. ఇటీవల వ్యాపార నైపుణ్య శిక్షణ పొందిన 35 మందికి సోమవారం సర్టిఫికెట్స్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దివ్యాంగులు ఈ సర్టిఫికెట్స్ ఆధారంగా ఆయా బ్యాంకుల వద్ద రుణాలు పొంది స్వయం కృషి ముందుకు సాగాలని సూచించారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడే దుకు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దివ్యాంగుల కు ఇచ్చే శిక్షణ వచ్చే నెల 2 వ తేదీ నుంచి రెండో బ్యాచ్ కు శిక్షణ ప్రారంభం అవుతుందని అన్నారు., కావునా దివ్యాంగులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని సూచించారు.

## అర్హులందరికీ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అందించాలి



మధిర డిసెంబర్ 30 మహా:సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి భవన్ నందు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లెక్కకు మించి హామీలను ఇచ్చి హామీలు అమలులో కోతలు విధిస్తోందని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ అంటూ సగానికి పైగా రైతుల రుణమాఫీ మరిచిపోయిందని రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు తీరని కలలాగా మిగిలిపోతున్నాయి అన్నారు. భూమిలేని పేదలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం. కార్మికుల కనీస వేతనం అమలు నిరుద్యోగ భృతి మాటల్లో చెప్పి ప్రజలను ఊరించడం తప్ప ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని పథకాలను అన్నిటిని అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ పథకాలు అందించాలని. కొద్దిమందికి పథకాలు అందించి ప్రజలందరికీ అందించినట్లు ప్రకటనలు చేయడం విడ్డూరం అని అన్నారు. పత్రికా విలేకరులను ఎన్నికల ముందు ప్రసన్నం చేసుకోవడం కోసం ఇల్లు ఇస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హెల్త్ కార్డులని వాగ్దానాలు చేసి వాటిని మరవటం దురదృష్టకరమని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసేందుకు ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు.